# ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 34.5
కనిష్ఠం 24.4

ANDHRAJYOTHY





## యాదాద్రి భువనగిరి

5

శుక్రవారం 5 జూలై 2024


**ప్రాజెక్టుల నీటిమట్టం**

| ప్రాజెక్టు | పూర్తిస్థాయి | ప్రస్తుతం | ఇన్‌ఫ్లో | అవుట్‌ఫ్లో |
|---|---|---|---|---|
| | నీటి మట్టం (అడుగులు) | | (క్యూసెక్కులు) | |
| సాగర్ (టీఎంసీలు) | 590 (312.5050) | 503.90 (121.5462) | నిల్ | 800 |
| మూసీ (టీఎంసీలు) | 645 (4.46) | 637.58 (2.69) | నిల్ | నిల్ |
| పులిచింతల (టీఎంసీలు) | 175 (45.77) | 95.17 (0.43) | 339 | 50 |

చికెన్ ధరలు | లైవ్ : రూ.142 | డ్రెస్ : రూ.220 | స్కిన్‌లెస్ : రూ.250

# జిల్లా సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

● కీలక అధికారులతో మంత్రి కోమటిరెడ్డి సమావేశం ● అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష
● రోడ్లు, భవనాలు, ఇరిగేషన్ శాఖల పురోగతిపై ఆరా

**సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రాధాన్య క్రమంలో అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇందుకోసం జిల్లా యంత్రాంగం శాఖలవారీగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించేందుకు సన్నద్ధమవుతోంది. జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన సాగునీరు, జాతీయ, రాష్ట్ర, గ్రామీణ రహదారులతోపాటు సాగునీటి శాఖకు సంబంధించి పనులు పూర్తి చేసేందుకు కావాల్సిన నిధులను సమకూర్చేందుకు ప్రభుత్వానికి నివేదికలు సిద్ధం చేస్తుంది.**

(ఆంధ్రజ్యోతి-యాదాద్రి)



జిల్లాకేంద్రంలోని ఓ హోటల్‌లో జిల్లా అభివృద్ధిపై మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిత్రంలో విప్ బీర్ల అయిలయ్య, కలెక్టర్ హనుమంతు కే.జెండగే, డీసీపీ రాజేష్‌చంద్ర

ఎన్నికల్లో ఇచ్చిన హామీలతోపాటు వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న పనులపై గురువారం భువనగిరిలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంత్ కె.జెండగే, అదనపు కలెక్టర్ గంగాధర్, డీసీపీ రాజేష్‌చంద్ర, భువనగిరి ఏసీపీ రవికిరణ్‌రెడ్డితో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమావేశమయ్యారు. సమావేశంలో జిల్లాలో నెలకొన్న ప్రధాన సమస్యలతోపాటు ఇరిగేషన్, రోడ్లు, భవనాల నిర్మాణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులనుంచి పలు శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులతోపాటు ఇంకా ఎంత మేరకు నిధులు అవసరమో? ఏయే స్థాయిల్లో పనులు ఉన్నాయన్న పూర్తి సమాచారాన్ని సిద్ధం చేసుకోవాలని మంత్రి అధికారులకు సూచించినట్లు సమాచారం.

**రోడ్లు, భవనాల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి**

జిల్లాలో చేపట్టిన రోడ్లు, భవనాల పురోగతిపై అధికారులతో మంత్రి కోమటిరెడ్డి చర్చించారు. హైదరాబాద్-విజయవాడ రహదారిని ఆరు లేన్లుగా మారుస్తున్న విషయం విధితమే. అయితే ఈ జాతీయ రహదారి 165 జిల్లాలోని భూదాన్‌పోచంపల్లి మండలం కొత్తగూడ నుంచి ప్రారంభమై చౌటుప్పల్ మండలం పంతంగి వరకు ముగుస్తుంది. అయితే ఈ రోడ్డు నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అదే విధంగా చిట్యాల-భువనగిరి రోడ్డు విస్తరణ, గ్రామీణ ప్రాంతాల్లోని లింకురోడ్ల అభివృద్ధికోసం కేంద్ర ప్రభుత్వం చర్చించి నిధుల మంజూరుకోసం ప్రయత్నాలు చేయనున్నట్లు మంత్రి అధికారులు వివరించారు. ఇందులో భాగంగా రోడ్ల మంజూరుకోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించినట్లు తెలిసింది. రీజినల్ రింగ్‌రోడ్డు అంశంపై అధికారులు మంత్రి చర్చించారు. కేంద్రంతో చ ర్చించి వీలైనంత ఆర్‌ఆర్‌ఆర్ పనులు ప్రారంభించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో భువనగిరి మండలంలోని రాయిగిరి రైతులు ఆర్‌ఆర్‌ఆర్‌ను వ్యతిరేకిస్తూ కోర్టును ఆశ్రయించిన విషయం విధితమే. ఇప్పటికే భూసేకరణ సంబంధించి 3డీ విడుదల కావడంతో రైతులతో చర్చించనున్నట్లు తెలిసింది.

**డీసీపీ కార్యాలయం నిర్మాణంపై..**

జిల్లాల పునర్నిర్మాణం అనంతరం ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాను నల్లగొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలుగా విభజించింది. అయితే నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు ఎస్పీలను నియమించింది. అయితే భువనగిరి డివిజన్‌ను రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి చేర్చించింది. భువనగిరి జోన్‌గా మార్చుచేసి, డీసీపీని నియమించింది. అప్పటినుంచి రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో జిల్లాలోని 17 మండలాలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం డీసీపీ కార్యాలయం పూర్వపు డిప్యూటీ సూపరింటెండెంట్ కార్యాలయం కొనసాగుతోంది. గత కొన్నేళ్లుగా ఇరుకైన గదిలోనే డీసీపీ కార్యాలయం విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే నూతనంగా డీసీపీ కార్యాలయం నిర్మాణంకోసం రాయిగిరిలో రెండుఎకరాల స్థలాన్ని కూడా కేటాయించారు. నిధులు మంజూరు కాకపోవడంతో డీసీపీ కార్యాలయాన్ని నిర్మించలేదు. ప్రస్తుత ప్రభుత్వం డీసీపీ కార్యాలయం నిర్మాణంపై దృష్టి కేంద్రీకరించినట్లు సమాచారం. ఈమేరకు అధికారులు మంత్రి దృష్టికి తెచ్చినట్లు తెలిసింది.

# ఏకకాలంలోనే రుణమాఫీ అమలు

● లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా రుణమాఫీ చేస్తాం ● ఆగస్టు 15లోపు పూర్తి కావడం ఖాయం ● రోడ్లు, భవనాల శాఖ మంత్రి వెంకట్‌రెడ్డి



యాదగిరిగుట్టలో మాట్లాడుతున్న రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**యాదగిరిగుట్ట రూరల్, జూలై 4:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సాక్షిగా రుణమాఫీ చేస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం యాదగిరిగుట్ట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీల వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి అన్ని ఏర్పాట్లు చేశారని చెప్పారు. గత ప్రభుత్వం రుణమాఫీని విడతలవారీగా చేయడం ద్వారా, అది కేవలం వడ్డీకే సరిపోయిందని, అలా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలోనే రుణమాఫీ అమలు చేస్తుందని, దీంతో రైతులు ఎంతో లబ్ధి పొందుతారని తెలిపారు. గతంలో అధికారం లేకున్నా, ఎంపీగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు తెచ్చి ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధిలో భాగంగా రూ.40కోట్లతో ఆలేరు బైపాస్ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. పదవులు ఉన్నవి ప్రజల కోసమని, వారి కోసమే మనమంతా పనిచేయాలని, ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా అండగా నిలవాలని కోమిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో దుకాణాలు, భూములు కోల్పోయిన వారికి న్యాయం చేస్తామని, క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజలు, వ్యాపారులకు సౌకర్యాలు కల్పిస్తామని, త్వరలో సీఎం రేవంత్‌రెడ్డిని గుట్టకు ఆహ్వానించి అభివృద్ధి పనులపై సమీక్షిస్తామన్నారు.

**సెప్టెంబరు చివరిలోగా గోదావరి జలాలు**

భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని సరఫరా చేయడానికి ఈ నెల 3న సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పరిస్థితిని ఆయన దృష్టికి తీసుకెళ్లామన్నారు. సెప్టెంబరు చివరిలోగా రూ.210కోట్లతో ప్రతీ గ్రామానికి మిషన్ భగీరథ ద్వారా గోదావరి జలాలు అందిస్తామని తెలిపారు. రాబోయే రెండేళ్లలో బస్వాపురం, గంధమల్ల రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి సహకారంతో ఆలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ముందువరుసలో ఉంచుతామన్నారు. కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ చీర శ్రీశైలం, జడ్పీటీసీ సభ్యురాలు తోటకూరి అనురాధబీరయ్య, వైఎస్ ఎంపీపీ ననబోలు ప్రసన్న శ్రీనివాస్‌రెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ కాటంరాజు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

# మండలానికో సారు

● మండలాల్లో ప్రత్యేక పాలన షురూ ● 17మంది ప్రత్యేక అధికారులు
● ఉత్తర్వులు జారీచేసిన కలెక్టర్ హనుమంతు కే.జెండగే

**యాదాద్రి, జూలై 4(ఆంధ్రజ్యోతి):** మండల ప్రజా పరిషత్ అధ్యక్షుల పదవీ కాలం బుధవారంతో ముగిసింది. గురువారంతో జిల్లా పరిషత్ పదవీకాలం కూడా ముగిసింది. మండల పరిషత్‌లకు, జిల్లా పరిషత్‌కు ప్రత్యేక అధికారుల నియమాకం చేపట్టాలని ప్రభుత్వం జిల్లాయంత్రాంగాన్ని ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా పరిధిలోని 17 మండలాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఉత్తర్వులు జారీచేశారు. మండల పరిషత్‌లలో ఇకనుంచి మండలానికో సారు ఉండనున్నారు. ఎంపీపీల స్థానంలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది.

**జడ్పీ ప్రత్యేక అధికారిగా కలెక్టర్**

**భువనగిరి రూరల్:** జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి పదవీ కాలం గురువారంతో ముగిసింది. జడ్పీ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ హనుమంతు కే.జెండగేను నియమిస్తూ పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు. జడ్పీ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ హనుమంతు కే.జెండగే శుక్రవారం అదనపు బాధ్యతలు చేపట్టనున్నట్లు జడ్పీ సీఈవో ఎన్.శోభారాణి తెలిపారు.

| మండలం | పేరు | హోదా(జిల్లా) |
|---|---|---|
| అడ్డగూడూరు | అయిలయ్య | పశుసంవర్ధక శాఖ అధికారి |
| ఆలేరు | కే.అనురాధ | వ్యవసాయ శాఖ అధికారి |
| ఆత్మకూర్ (ఎం) | ఎం.రాజారాం | మత్స్య అభివృద్ధి అధికారి |
| భువనగిరి | డి.విష్ణువర్ధన్ రెడ్డి | జడ్పీ డిప్యూటీ సీఈవో |
| బీబీనగర్ | జి.అన్నపూర్ణ | హార్టికల్చర్, సెరీకల్చర్ అధికారి |
| బొమ్మలరామారం | వి.జ్యోతికుమార్ | భూగర్భజల శాఖ అధికారి |
| చౌటుప్పల్ | రాజేశ్వర్ రెడి | పరిశ్రమల శాఖ మేనేజర్ |
| గుండాల | వెంకటేశ్వర్లు | ముఖ్య ప్రణాళిక అధికారి |
| మోటకొండూరు | పి.నాగమణి | సహకార శాఖ అధికారి |
| మోత్కూరు | బి.యాదయ్య | బీసీ సంక్షేమ అధికారి |
| నారాయణపూర్ | ఎం.జైపాల్ రెడ్డి | ఎస్సీ అభివృద్ధి అధికారి |
| భూదాన్‌పోచంపల్లి | కె.విద్యాసాగర్ | చేనేత శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ |
| రాజాపేట | పి.సునంద | పంచాయతీ శాఖ అధికారి |
| రామన్నపేట | రాఘవారెడి | మైన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ |
| తుర్కపల్లి | సురేశ్ | అదనపు డీఆర్‌డీవో |
| వలిగొండ | కేఎంపీ జనార్ధన్ రావు | స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ |
| యాదగిరిగుట్ట | ఎసబిత | మార్కెటింగ్ అధికారి |

ఇన్‌స్పైర్ అవార్డ్స్ 2024-25

# నామినేషన్లు ప్రారంభం

**భువనగిరి టౌన్, జూలై 4:** విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలపై ఆసక్తి పెంచే లక్ష్యంతో నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్ఐఎఫ్), డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఓఎస్‌టీ) సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇన్‌స్పైర్ అవార్డ్స్ 2024-25 నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు డీఈవో కే.నారాయణరెడ్డి గురువారం తెలిపారు. ఆన్‌లైన్ నామినేషన్లకు 6నుంచి 10వ తరగతి విద్యార్థులు అర్హులని తెలిపారు. ఈ మేరకు శనివారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు టీ-సాట్ నెట్‌వర్క్ నిర్వహించే టెలికాన్ఫరెన్స్‌ను టీవీలలో విద్యార్థులు వీక్షించి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఇందుకోసం పాఠశాలలో ఏర్పాట్లు చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ అధికారి భరణి 9000989726ను సంప్రదించాలని సూచించారు.

# జాతీయ స్థాయి శిబిరానికి ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో నారాయణరెడ్డి

**భువనగిరి టౌన్, జూలై 4:** విద్యార్థుల్లో నాయకత్వ లక్షణం, పలు అంశాల్లో స్ఫూర్తిని నింపే లక్ష్యంతో పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం కేంద్ర ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఏటా నిర్వహించే జాతీయ స్థాయి శిక్షణా శిబిరానికి ఇద్దరు జిల్లా విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 7 నుంచి 12వ తేదీ వరకు గుజరాత్‌లోని వాద్‌నగర్‌లోని వెర్నాక్యులర్ పాఠశాలలో నిర్వహించే శిబిరానికి చౌటుప్పల్ కేజీబీవిలో పదో తరగతి చదువుతున్న ఎస్‌కే రఫియా, భువనగిరి కేంద్రీయ విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న డి.సాత్విక్ ఎంపికయ్యారు. గైడ్ టీచర్‌గా చౌటుప్పల్ కేజీబీవీ జీవశాస్త్రం ఉపాధ్యాయురాలు కే.కవిత శిక్షణ తరగతులకు వెళ్లనున్నారు. ఈ మేరకు శిక్షణా తరగతులకు వెళ్తున్న విద్యార్థులను, గైడ్ టీచర్‌ను డీఈవో డాక్టర్ కె నారాయణరెడ్డి గురువారం తన కార్యాలయంలో అభినందించారు. కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా రైతు భరోసా

● వరికి రూ.500 బోనస్ ఇవ్వాలని రైతుల డిమాండ్ ● ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి



జూలూరు పీఏసీఎస్ సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

**భూదాన్‌పోచంపల్లి, జూలై 4:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో రైతులకు సహాయం చేసేందుకు అమలు చేయనున్న రైతు భరోసా పథకం పారదర్శకంగా చేపట్టనుందని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయం సేకరించారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. అన్నివర్గాల అభ్యున్నతికోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అతి త్వరలో రైతులు తీపి కబురు వింటారన్నారు. ఆగస్టు 15 వరకు ఏకకాలంలో రూ.2లక్షల వరకు రైతుల రుణమాఫీ చేస్తోందన్నారు. రైతుల అభిప్రాయాల సేకరణలో అత్యధికులు ఐదు ఎకరాల్లోపు ఉన్న రైతులకే రైతు భరోసా కల్పించాలన్నారు. రైతుబంధుకు పరిమితి పెట్టి, వరికి రూ.500 బోనస్ కల్పించాలని, అన్నిరకాల పంటలకు వర్తింపజేయాలని అత్యధిక రైతులు అభిప్రాయం వ్యక్తంచేశారు. కార్యక్రమానికి డీసీసీబీ డైరెక్టర్, జూలూరు పీఏసీఎస్ చైర్మన్ అందెల లింగం యాదవ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జిల్లా సహకార శాఖాధికారి పి.నాగమణి, మండల వ్యవసాయాధికారి ఎజాజ్ అలీఖాన్, పీఏసీఎస్ డైరెక్టర్లు పి.కిషన్, డి.శ్రీశైలంయాదవ్, ఎం.పెంటయ్య, సీఈవో రెబ్బాస్ నర్సింహ, మాజీ చైర్మన్ పక్కీరు మల్లారెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

రేపు అంగన్‌వాడీ కేంద్రాల్లో

# చిన్నారుల బరువు నమోదు

**భువనగిరి టౌన్, జూలై 4:** జిల్లాలోని ఆరేళ్లలోపు పిల్లల బరువులను శనివారం అంగన్‌వాడీకేంద్రాల్లో నమోదు చేయనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కేవీ కృష్ణవేణి, సీడీపీవో ఆర్.స్వరాజ్యం తెలిపారు. గురువారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు చిన్నారుల బరువుల నమోదుకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా తలపెట్టిన కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలను, రాని పిల్లలను కూడా తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాలకు తీసుకెళ్లి బరువును నమోదు చేయాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు బరువుల నమోదుపై శ్రద్ధచూపి వివరాలను నమోదు చేయాలన్నారు.



# మద్దతు ధర హామీని ప్రధాని నిలుపుకోవాలి

● రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మ



జిల్లాకేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న నాయకులు

**భువనగిరి టౌన్, జూలై 4:** ధాన్యం మద్దతు ధరపై ఇచ్చిన హామీని ప్రధాని నరేంద్ర మోదీ నిలుపుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. అఖిలభారత కిసాన్ సభ పిలుపుమేరకు గురువారం భువనగిరిలో నిర్వహించిన నిరసనలో ఆమె మాట్లాడారు. ఢిల్లీలో 16 నెలలపాటు జరిగిన రైతు నిరసన విరమణకు మద్దతు ధరపై ప్రధాని ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదన్నారు. ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సూచనల మేరకు పంట పెట్టుబడికి 50శాతం అదనంగా కలిపి మద్దతు ధర ఇవ్వాల్సి ఉండగా, కేవలం కంటి తుడుపు మద్దతు ధరతో రైతులను ప్రభుత్వాలు మోసగిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, నాయకులు కొల్లూరు రాజయ్య యానాల దామోదర్ రెడ్డి, ఏశాల అశోక్, ఇమ్రాన్, చెక్క వెంకటేష్, రమేష్, అయిలయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

# ‘మధ్యాహ్న భోజన’ బిల్లులు వచ్చేశాయ్

**భువనగిరి టౌన్, జూలై 4:** గత విద్యా సంవత్సరంలో పెండింగ్‌లో ఉన్న 1 నుంచి 8వ తరగతుల రెండు నెలల మధ్యాహ్న భోజన బిల్లుల వాటాను గురువారం ప్రభుత్వం విడుదల చేసింది. 1 నుంచి 8వ తరగతి విద్యార్థుల మధ్యాహ్న భోజనం బిల్లుల్లో కేంద్ర ప్రభుత్వం 60శాతం భరిస్తుండగా మిగతా 40శాతం రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. అయితే విద్యార్థులకు అందజేసే కోడిగుడ్డు పూర్తి బిల్లును రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తోంది. 9, 10 వ తరగతి విద్యార్థుల బిల్లులను మాత్రం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఈ మేరకు గత విద్యా సంవత్సరంలో పెండిగ్‌లో ఉన్న 658 పాఠశాలల 1 నుంచి 8వ తరగతి విద్యార్థుల మార్చి, ఏప్రిల్ మధ్యాహ్నం భోజనం బిల్లులను కేంద్రం తనవంతు వాటా రూ.1,04,17,674ను జూన్‌లో విడుదల చేయగా ఏజెన్సీల ఖాతాల్లో జమయ్యాయి. కాగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా కోడిగుడ్ల బిల్లు రూ.13,69,400, కార్మికుల గౌరవ భృతి రూ.36.81లక్షలు మొత్తంగా రూ.50,50,400ను గురువారం విడుదలచేసింది. ఈ మేరకు ఎంఈవోలు అందజేసే బిల్లులను ఎస్టీవో కార్యాలయాలు ఏజెన్సీల ఖాతాల్లో జమ చేయనున్నాయి. జూన్ బిల్లు ఇంకా పెండింగ్‌లోనే ఉంది. అయితే 9, 10వ తరగతుల బిల్లులు మాత్రం గత విద్యా సంవత్సరానికి మార్చి, ఏప్రిల్ ప్రస్తుత విద్యాసంవత్సరంలో జూన్ బిల్లులు రావాల్సి ఉంది. బిల్లుల చెల్లింపులో ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు జాగ్రత్తలు పాటించాలని డీఈవో కె నారాయణరెడ్డి సూచించారు.



భువనగిరి మండలం తాజ్‌పూర్‌లో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న నాయకులు

# దొడ్డి కొమరయ్య ఆదర్శనీయుడు

● జిల్లావ్యాప్తంగా కొమరయ్య 78వ వర్ధంతి ● జిల్లాకేంద్రంలో ఆయన విగ్రహానికి ఘన నివాళి

**భువనగిరి అర్బన్ 4:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, పోరాటంలో అసువులు బాసిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య ఆదర్శనీయుడని పలువురు కొనియాడారు. కొమరయ్య 78వ వర్ధంతిని గురువారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి.బెన్ షాలోమ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా భువనగిరి పట్టణంలో పలు సంఘాల ఆధ్వర్యంలో కొమరయ్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, సూపరింటెండెంట్ రామారావు పాల్గొన్నారు.

# ‘ధరణి’ సమస్యలు పరిష్కరించాలి

● తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలో సీపీఐ నేతలు

**సంస్థాన్‌నారాయణపురం, జూలై 4:** పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలు పరిష్కరించాలని సీపీఐ నేతలు డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చనగోని గాలయ్య మాట్లాడుతూ స్థానిక కార్యాలయంలో ధరణి దరఖాస్తు సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సమస్యలను పరిష్కరించాలన్నారు. రైతులను ఇబ్బందిపెడుతున్న సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలని, కార్యాలయంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలన్నారు. రాచకొండ రైతాంగం ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించాలన్నారు. రాచకొండలో గ్రామపంచాయతీకి కేటాయించిన ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని డిమాండ్‌చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కృష్ణకు అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురుమిద్దె శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, నాయకులు కలకొండ సంజీవ, చిలువేరు అంజయ్య, పొట్ట శంకరయ్య, సుర్వి నరసింహ, వీరమల్ల యాదయ్య, పల్లె మల్లారెడ్డి, నల్లవెల్లి ముత్యాలు పాల్గొన్నారు.




తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

## పెద్దచెరువుకు జలకళ






భువనగిరి పెద్దచెరువు

చెరువు నిండితే.. ఆ ఊరి కడుపు నిండినట్టే. సమృద్ధి పంటలు, చేతివృత్తులకు చేతినిండా పని, మత్స్యకారుల ఆర్థిక పరిపుష్టికి ఎందో దోహదమవుతాయి. ఇటీవల కురిసిన వర్షాలకు భువనగిరి పెద్దచెరువు జలకళను సంతరించుకుంది. చెరువు నిండా నీరు ఉండడంతో అటుగా వెళుతున్న వాహనదారులు, ప్రయాణికులు చెరువుల అందాలను తిలకిస్తూ ముందుకు సాగుతున్నారు.

● స్టాఫ్ ఫొటోగ్రాఫర్, యాదాద్రి భువనగిరి



నిండు కుండలా భువనగిరి పెద్దచెరువు

# నృసింహుడి జూన్ ఆదాయం రూ.23.91కోట్లు

**యాదగిరిగుట్ట ఆలయ ఈవో భాస్కరరావు**

**యాదాద్రి, జూలై 4 (ఆంధ్రజ్యోతి):** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన ఖజానాకు జూన్ నెలలో మొత్తం రూ.23,91,09,020ఆదాయం సమకూరిందని ఆలయ ఈవో ఎ.భాస్కర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రసాద విక్రయం ద్వారా రూ.4,85,71,780, హుండీ రూ.3,48,12,940, వీఐపీ దర్శనం రూ.1,90,95,450, ఆర్జిత సేవలు రూ.87,54,503, బ్రేక్ దర్శనం రూ.80,49,900, వ్రతమండపం రూ.36,14,200, విచారణ శాఖ రూ.38,83,183, ఇతరముల ద్వారా రూ.11,23,27,064 వరకు ఆదాయం సమకూరిందని, జూన్ 2023లో రూ.16,36,04,962 ఆదాయం సమకూరిందని తెలిపారు. గతంతో పోలిస్తే ఈ సారి రూ.7,55,04,058 వరకు ఎక్కువ ఆదాయం సమకూరిందన్నారు. స్వామివారి దర్శనం కోసం విచ్చేసే భక్తుల కోసం సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామని తెలిపారు. గిరి ప్రదక్షిణ దారిలో సిమెంట్ ప్లేవర్‌స్టైల్స్ ఏర్పాటుచేశామని, 5వేల మందితో స్వాతినక్షత్రం రోజున గిరి ప్రదక్షిణ ప్రారంభించినట్టుపేర్కొన్నారు. భక్తులకు రోజుకు 600నుంచి వేయిమందికి వరకు అన్నప్రసాద సౌకర్యం, వినాయక నాట్యమండలి సురభి బృందంతో నాలుగు రోజుల పాటు నాటకాలు ప్రదర్శించినట్లు తెలిపారు. స్థానికులకు ప్రతి మంగళవారం ఉదయం 8.30నుంచి 9గంటల వరకు ఉచితంగా గర్భాలయ దర్శనం, 54,213 మంది భక్తులు తలనీలాలు, 508బస్సుల ద్వారా 9,56,514 మంది భక్తులను కొండపైకి ఉచిత బస్సు రవాణా కల్పించామని పేర్కొన్నారు.

# అవమాన భారంతో వివాహిత ఆత్మహత్యాయత్నం

● వేధింపుల ఘటనతో ఇరువర్గాలపై కేసులు ● యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరులో ఘటన

**అడ్డగూడూరు, జూలై 4:** ఓ మహిళపై వేధింపుల ఘటన ఇరువర్గాలపై కేసులు నమోదుకాగా, అవమాన భారం భరించలేక ఓ వివాహిత ఆత్మహత్యాయత్నం చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరులో ఈ సంఘటన జరగింది. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన దుర్సోజు రవీంద్రాచారి అదే గ్రామానికి చెందిన సట్టు శైలజను ఏడాదిగా వెంబడిస్తూ అసభ్యకరంగా సైగలు చేస్తున్నాడని సదరు మహిళ తన భర్త సట్టు రవికి విషయం చెప్పింది. దీంతో రవితోపాటు ఆయన సోదరుడు సట్టు పరుశురాములు, మరికొంతమంది రవీంద్రాచారి ఇంటికి వెళ్లి నిలదీశారు. దీంతో రవీంద్రాచారి, ఆయన భార్య అసభ్యంగా తిట్టి, శైలజ, రవిని నెట్టేశారని, ఈ విషయంపై శైలజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇదిలా ఉంటే తన ఇంటిపైకి వచ్చి భార్య రాజేశ్వరి, కుమారుడు శివపై దాడి చేశారని రవీంద్రాచారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

**అవమాన భారంతో..**

అవమాన భారంతో రవీంద్రాచారి భార్య రాజేశ్వరి ఆత్మహత్యాయత్నం చేఇంది. సట్టు రవి, సట్టు పరుశురాములు పలువురితో కలిసి వచ్చి ఈ నెల 1వ తేదీన అర్ధరాత్రి రవీంద్రాచారి భార్య రాజేశ్వరి, కుమారుడు శివపై దాడి చేశారని, ఈ విషయమై 100కి ఫోన్ చేయగా పెట్రోలింగ్ పోలీసులు సంఘటన స్థలానికి వచ్చారని మరుసటి రోజు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రవీంద్రాచారి భార్య రాజేశ్వరి ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో కొంతమంది నాయకులు, పోలీసులు రాజీపడాలని బలవంతం చేసినట్లు రవీంద్రాచారి ఆరోపించారు. ఇదిలా ఉండగా ఈ నెల 3వ తేదీన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య.. దుర్సోజు రవీంద్రాచారిని సస్పెండ్ చేస్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇన్ని అవమానాలు తట్టుకోలేక రవీంద్రాచారి భార్య రాజేశ్వరి గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. చికిత్సకోసం తిరుమలగిరి మండల కేంద్రానికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో సూర్యాపేట ఏరియా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

# ప్రజాసేవకు విరమణ లేదు



కొండమల్లేపల్లి ఎంపీపీ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

● ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

**దేవరకొండ, జూలై 4:** సమాజంలో ప్రభుత్వ అధికారులకు తప్ప ప్రజాప్రతినిధులకు పదవీ విరమణ ఉండదని, నిత్యం ప్రజాసేవలోనే కొనసాగడానికే అవకాశం ఉంటుందని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం కొండమల్లేపల్లిలో నిర్వహించిన ఎంపీపీ, వైస్‌ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే దృక్పథం ఉన్నప్పుడు ప్రజాప్రతినిధులకు ప్రజల్లో మంచి ఆదరణ ఉంటుందన్నారు. తన కుమార్తె కొండమల్లేపల్లి నూతన మండలంగా ఏర్పడి మొదటి ఎంపీపీగా ప్రజల ఆదరణను పొందడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమన్నారు. ఎంపీపీ దూదిపాల రేఖారెడ్డి సామాజిక సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రశంసించారు. అనంతరం పదవీకాలం ముగిసిన ప్రజాప్రతినిధులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్‌అలీ, మధుసూదన్‌రెడ్డి, జడ్పీటీసీ సరస్వతమ్మ, ఎంపీడీవో రాంరెడ్డి, దేవరకొండ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, కోఆప్షన్ మెం బర్ సిరాజ్‌ఖాన్, నాయిని మాధవరెడ్డి, వేమన్‌రెడ్డి, లక్కిదాస్, కొర్ర రాం సింగ్, యుగంధర్‌రెడ్డి, కుంభం శ్రీనివాస్‌గౌడ్, గంధం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయం ప్రారంభం**

కొండమల్లేపల్లి మండలంలోని ఎస్వీ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు మంచి సహకారం అందే అవకాశం ఉందన్నారు. కొండమల్లేపల్లి జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే కృషి చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జర్నలిస్టులకు న్యాయం జరిగిందని, ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తగిన న్యాయం చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ప్రెసిడెంట్ విరాహత్‌అలీ, జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పులిమామిడి మహేందర్‌రెడ్డి, గాదె గిరిధర్‌రావు, మాధవరెడ్డి, ఉట్కూరి వేమన్‌రెడ్డి, ఏరుకొండ రాము పాల్గొన్నారు. అదేవిధంగా మార్కెట్ యార్డులో జరిగిన దేవరకొండ డివిజన్ వర్కింగ్ జర్నలిస్టు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఐజేయూ అధ్యక్షుడు విరాహత్‌అలీ మాట్లాడారు.

# సీఎం అవుతావని రేవంత్‌రెడ్డికి ఆనాడే చెప్పా

● క్షమాభిక్షపై విడుదలైన ఖైదీ నాగయ్య

**నిడమనూరు, జూలై 4:** ప్రజల కోసం పోరాడుతున్న తపన చూసి మీరు తప్పకుండా ముఖ్యమంత్రి అవుతారని సీఎం రేవంత్‌రెడ్డికి జైలులో ఆనాడే చెప్పానని క్షమాభిక్ష ఖైదీ తరి నాగయ్య అన్నారు. భార్య మీద కోపంతో క్షణికావేశంలో కుమారుడిని కాల్వలో ముంచి చంపిన కేసులో 16 ఏళ్ల శిక్ష అనుభవించి ప్రభుత్వ క్షమాభిక్షతో జైలు నుంచి ఇటీవల విడుదలైన నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం గుంటుకగూడెం గ్రామానికి చెందిన తరి నాగయ్య. విలేకరులతో జైలు అనుభవం పంచుకున్నారు. తాను తెలియక చేసిన తప్పుకు తనను నల్లగొండ జైలుకు తరలించక ముందు మొదట చర్లపల్లి జైలులో ఖైదీగా శిక్ష అనుభవించానని తెలిపారు. అక్కడ ఉన్న సమయంలోనే ఓటుకు నోటు కేసులో ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి కూడా చర్లపల్లి జైలుకు రిమాండ్ ఖైదీగా వచ్చారని గుర్తుచేశారు. జైలులో ఆయనకు సహాయకుడిగా పనిచేశానని, రేవంత్‌రెడ్డితో అనేక విషయాలపై మాట్లాడానని తెలిపారు. ప్రజల కోసం ఆయన ఎంతో తపన పడేవారన్నారు. ఆయన తపన చూసి కచ్చితంగా సీఎం అవుతాడని, ఆయనతో పాటు ఖైదీలకు కూడా ఆనాడే చెప్పానన్నారు. జీవిత ఖైదీలకు క్షమాభిక్ష కోసం ఒత్తిడి తేవాల్సిందిగా అప్పట్లో ఆయన్ను అనేకసార్లు కోరానని తెలిపారు. జైలు నుంచి విడుదలైన తర్వాత తమకు బతుకుదెరువు కోసం ఉపాధి కల్పిస్తానని ఆనాడే రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం అయిన తర్వాతే తనలాంటి అనేక మంది జీవిత ఖైదీలకు క్షమాభిక్షకు మోక్షం లభించిందన్నారు. అనేక ఇంటర్వ్యూల్లో రేవంత్‌రెడ్డి తన పేరు ప్రస్తావించాడని గుర్తుచేశారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలుస్తానన్నారు. తెలియక చేసిన తప్పుకు తాను 16 ఏళ్ల జైలులో గడిపానని, శేష జీవితం కుటుంబంతో ఆనందంగా గడిపేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. సీఎం తనకు ఉపాధి కల్పించాలని నాగయ్య అన్నారు.



తరి నాగయ్య

# మాటు వేసి.. వెంబడించి

● ఉపాధ్యాయురాలి ఆభరణాలతో చైన్ స్నాచర్ల పరారీ



సీసీ ఫుటేజీలో రికార్డైన అనుమానితులు

**నాగార్జున సాగర్, జూలై 4:** ఆమె ప్రభుత్వ ఉపాధ్యాయురాలు... విధులు ముగించుకుని గురువారం సాయంత్రం తన స్కూటీపై పాఠశాల నుంచి బయలుదేరారు. అప్పటికే మాటు వేసిన ఇద్దరు చైన్ స్నాచర్లు ద్విచక్ర వాహనంపై ఆమెను అనుసరించారు. సుమారు 20కిలోమీటర్ల దూరం వెంబడించి ఆమె మెడలో ఉన్న నాలుగు తులాల తాళిబొట్టు, బంగారు గొలుసు అపహరించారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని హిల్‌కాలనీలో ఈ సంఘటన జరిగింది. సాగర్ సీఐ భీసన్న, బాధితురాలు రూపారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నాగార్జునసాగర్‌లోని హిల్‌కాలనీకి చెందిన మెట్ల రూపారెడ్డి పెద్దవూర జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. గురువారం సాయంత్రం విధులు ముగించుకుని ఐదు గంటల సమయంలో తన స్కూటీపై పెద్దవూర నుంచి నాగార్జునసాగర్‌కు బయలుదేరారు. ఈ క్రమంలో పెద్దవూర చౌరస్తా నుంచి ద్విచక్ర వాహనంపై ఇద్దరు దుండగులు ఉపాధ్యాయురాలి స్కూటీని అనుసరించి వస్తున్నారు. నాగార్జునసాగర్‌లోని హిల్‌కాలనీ నర్సరీ వద్ద జనసంచారం లేదని గమనించిన దుండగులు స్కూటీపైనే ఉన్న ఉపాధ్యాయురాలి మెడలోని నాలుగు తులాల తాళి బొట్టు, బంగారు గొలుసు లాక్కొని మాచర్ల వైపు పరారయ్యారు. ఉపాధ్యాయురాలు స్కూటీపై నుంచి కింద పడిపోవడంతో ఆమెకు స్వల్ప గాయాలయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్ల సీఐ తెలిపారు. సాగర్‌లోని అన్ని కూడళ్లలోని సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

## జాబ్‌మేళాకు 400మంది విద్యార్థులు హాజరు

**నల్లగొండ, జూలై 4:** మహాత్మాగాంధీ యునివర్సిటీలో గురువారం నిర్వహించిన జాబ్ మేళాకు 400మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారని ఎంజీయూ ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ వై. ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీ, నాన్‌ఐటీ రంగాల్లో అవకాశాలకు బీటెక్, ఎంసీఏ, బీఎస్సీ కంప్యూటర్స్‌లతో పాటు ఇతర డిగ్రీల అర్హతతో విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. 150 మందికి పైగా విద్యార్థులు ఆన్‌లైన్ ఇంటర్వ్యూలో కూడా పాల్గొన్నారన్నారు. పరీక్షలతో పాటు ఇంటర్వ్యూలతో ఆయా కంపెనీలకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

## బైక్ అదుపుతప్పి యువకుడు మృతి



రాఘవేంద్రచారి(ఫైల్)

**మర్రిగూడ, జూలై 4:** బైక్ అదుపుతప్పి కిందపడి యువకుడు మృతిచెందాడు. ఈ సంఘటన మండలంలోని సరంపేట గ్రామ శివారులో బుధవారం రాత్రి జరిగింది. ఎస్ఐ రంగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రాఘవేంద్రచారి(35) రాంరెడ్డిపల్లి గ్రామంలో తన బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి బుధవారం వెళ్లాడు. రాఘవేంద్రచారి అదేరోజు రాత్రి బైక్‌పై తన స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యలోని మత్స్యగిరి లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయంలో సమీపంలో బైక్ అదుపు తప్పి కింద పడిపోయాడు. గురువారం ఉదయం సరంపేట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన పొలం పనుల నిమిత్తం వెళ్తుండగా దారి పక్కన పడి ఉన్న రాఘవేంద్రచారిని గుర్తించి ఆయన భార్యకు సమాచారం ఇచ్చాడు. వెంటనే ఆమె సంఘటనా స్థలానికి వెళ్లి చూసింది. అప్పటికే రాఘవేంద్రచారి మృతిచెంది ఉన్నాడు. భార్య ఉషారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## 45 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత



పోలీసులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

**కొండమల్లేపల్లి, జూలై 4:** వాహనంలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి చౌరస్తా వద్ద పోలీసులు గురువారం పట్టుకున్నారు. కొండమల్లేపల్లిలో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా వెళ్తున్న బొలెరో వాహనంలో కన్పించింది. దానిని ఆపి తనిఖీ చేయగా 45బస్తాల రేషన్ బియ్యం ఉండడంతో స్వాధీనం చేసుకున్నారు. ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.

## ఉద్యోగి ఆత్మహత్య



మోషయ్య(ఫైల్)

**మేళ్లచెర్వు, జూలై 4:** సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల పరిధిలోని దొండపాడు ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో వెటర్నరీ అసిస్టెంట్ కార్యాలయ ఆవరణలోనే బుధవారం రాత్రి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చిలుకూరు మండలం కొండాపురం గ్రామానికి చెందిన పెరుమాళ్ళ మోషయ్య(51) చింతలపాలెం మండల పరిధిలోని దొండపాడు ప్రాథమిక పశువైద్య కేంద్రంలో పది సంవత్సరాలుగా వెటర్నరీ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. కుటుంబ కలహాలతో కొంతకాలంగా భార్యాభర్తలు విడిగా ఉంటున్నారు. మోషయ్య దొండపాడు గ్రామంలోని తన తండ్రి వద్ద నివాసముంటున్నాడు. గురువారం ఉదయం ఆరు గంటల సమయంలో పశువైద్య కేంద్రంలోని వరండాలో కొక్కానికి చీరతో ఉరి వేసుకుని ఉన్న మోషయ్యను స్థానికులు గమనించారు. వెంటనే తండ్రి వీరయ్యకు సమాచారం ఇచ్చారు. అప్పటికే ఆయన మృతిచెంది ఉన్నాడు. మోషయ్య తండ్రి వీరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మోషయ్యకు ఇద్దరు కుమారులు ఉన్నారు.

## శాస్త్రోక్తంగా నిత్య పూజలు

**భువనగిరి అర్బన్, జూలై 4:** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దివ్యక్షేత్రంలో నిత్య కైంకర్యాలు పాంచారాత్రగమశాస్త్ర రీతిలో గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రభాతవేళ సుప్రభాతంతో స్వామిఅమ్మవార్లను మేల్కొలిపి అర్చకస్వాములు గర్భగుడిలో కొలువుదీరిన స్వయంభువులను, సువర్ణ ప్రతిష్ఠామూర్తులను వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ అభిషేకించి తులసీ దళాలతో సహస్రనామార్చన జరిపారు. ప్రధానాలయ అష్టభుజి ప్రాకార మండపంలో స్వామి అమ్మవార్లను ముగ్ధమనోహరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై తీర్చిదిద్ది సుదర్శన శతక పఠనాలతో హవనం నిర్వహించారు. అనంతరం గజవాహన సేవలో ఊరేగించి విశ్వక్సేనుడి తొలిపూజలతో నిత్యతిరుకల్యాణోత్సవ పర్వాలు ఆగమశాస్త్రరీతిలో చేపట్టారు. సాయంత్రం ప్రధానాలయ ముఖమండపంలో దర్బారు సేవోత్సవం చేపట్టిన ఆచార్యులు అలంకార వెండి జోడు సేవలు, సహస్రనామార్చనలు నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో నిత్య కైంకర్యాలు వేదమంత్రాలు మంగళవాయిద్యాల నడుమ వైభవంగా జరిపారు. కొండపైన శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామికి రుద్రహవనం శైవాగమ పద్ధతిలో నిర్వహించారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.19,12,316 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపారు.



ప్రాకార మండపంలో నిత్యకల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

# చెత్త కుప్పలకు నిలయంగా..

● డబుల్ బెడ్‌రూం ఇళ్ల పక్కనే చెత్త డంప్ ● 18నెలల క్రితం పేదలకు ఇళ్లు కేటాయింపు ● సౌకర్యాలు లేక అప్పగించని అధికారులు



డబుల్‌బెడ్‌రూం ఇళ్ల స్థలాల్లో పేరుకపోయిన చెత్త కుప్పలు



**బీబీనగర్, జూలై 4:** అవి పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు. సౌకర్యాలు లేకపోవడంతో నివాసయోగ్యంగా లేని లబ్ధిదారులూ ఉండడం లేదు. 18నెలలు గడుస్తున్నా వాటి గురించి ఎవరూ పట్టించు కోవడం లేదు. ఇంకేముందు కొందరు ప్రబుద్ధులు డబుల్ బెడ్‌రూం ఇళ్ల ప్రాంతాన్ని చెత్త డంపింగ్ యార్డుగా మార్చి దర్జాగా చెత్త వేస్తున్నారు. నిత్యం చెత్త కుప్పలు తగులబెడుతూ కాలుష్యాన్ని కలుషితం చేస్తున్నారు. బీబీనగర్ పట్టణ శివారులో భూదాన్‌పోచంపల్లికి వెళ్లే ప్రధాన దారిని ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల సముదాయం నిర్మించారు. లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించని అధికారులు, నివాసం ఉండడానికి అవసరమైన సదుపాయాలు కల్పించడం లేదు. దీంతో ఏడాదిన్నర కాలంగా వాటిని లబ్ధిదారులకు అప్పగించలేదు. పేదల సొంతింటి కల నెరవేరకపోగా, నిరుపయోగంగా చెత్త కుప్పలకు నిలయంగా మారి దుర్వాసన వెదజల్లుతోంది. బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఆస్పత్రిలో వాడి పడేసిన వైద్య పరికరాలు, ఇతరత్ర వ్యర్థాలను ట్రాక్టర్ల ద్వారా తీసుకొచ్చి ఇక్కడే పారబోస్తుండడంతో వ్యర్థాలన్నీ గుట్టలుగా మారాయి. వాని నిప్పు పెట్టి తగులబెడుతుండడంతో దుర్వాసనతో కూడిన పొగ వస్తోంది. ఈగల మోతతో ఇక్కడి పరిసరాలను కలుషితం చేస్తున్నాయి.

**సొంతింటి కల నెరవేరేది ఎప్పుడో?**

బీబీనగర్- భూదాన్‌పోచంపల్లి రోడ్డు మార్గంలో సర్వే నెంబర్ 495/1లో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి 2017 జూలై 24న అప్పటి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి 40 ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణ వ్యయం భారంగా మారడంతో కాంట్రాక్టర్లు ఇళ్ల నిర్మాణాలను మధ్యలోనే ఆపేశారు. ప్రజల నుంచి వ్యతిరేక వస్తుండడంతో కొండమడుగులో 30 ఇళ్లు, బీబీనగర్‌లో 40 ఇళ్లకు 11 ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేశారు. లబ్ధిదారుల ఎంపిక చేసేందుకు గత ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. బీబీనగర్‌లోని 11డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కోసం 359 మంది దరఖాస్తు చేసుకోగా, అందులో 157మందిని అర్హులుగా గుర్తించారు. 2023 ఫిబ్రవరి 17వ తేదీన రిజర్వేషన్ల వారీగా లక్కీ డ్రా ద్వారా 11మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఎస్సీలకు-4, ఎస్టీలకు-2, మైనార్టీకి- 1, బీసీ, ఓసీలకు-4 చొప్పున ఇళ్లు కేటాయించారు.



కుప్పలు తెప్పలుగా ఎయిమ్స్ ఆస్పత్రి వ్యర్థాలు

**చర్యలు తీసుకుంటాం**

నేను ఇక్కడ విధుల్లో చేరకముందే డబుల్‌బెడ్ రూం ఇళ్ల స్థలాల పక్కన చెత్త డంప్ చేస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది. ఎయిమ్స్ నుంచి కూడా మెడిసిన్ రహిత కాటన్ కవర్లను ఇక్కడ పోస్తున్నట్లు తెలిసింది. ఎవరు అనుమతులు ఇచ్చారో తెలుసుకుంటాం. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నివారణ చర్యలు తీసుకుంటాం. అలాగే లబ్ధిదారులకు త్వరగా ఇళ్లు అప్పగించేందుకు అధికారుల దృష్టికి తీసుకెళ్తా.

● ఇంద్రసేనారెడ్డి, పంచాయతీ కార్యదర్శి బీబీనగర్

# మార్కెట్‌లో రూ.10 నోటు

● వ్యాపారులకు ఇబ్బందిగా రూ.10, రూ.20 నోట్లు ● డిజిటల్ చెల్లింపులపైనే ప్రజల మొగ్గు

**భూదాన్‌పోచంపల్లి, జూలై 4:** మార్కెట్లో చిల్లర డబ్బులు దొరక్క వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందులోనూ రూ.10 నోట్ల కొరత చాలా ఉంది. మార్కెట్లో రూ.10నోట్ల చెలామణి తగ్గిపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఒకవేళ ఉన్నా చిరిగిపోయినవి చలామణి అవుతున్నాయి. ప్రతి చిన్న వస్తువుకు కొనుగోలుదారుడు ఆన్‌లైన్ పేమెంట్లు చేస్తున్నారు. లేకుంటే రూ.500, రూ.200ల నోట్లు ఇస్తుండడంతో చిల్లర కొరత తలెత్తుతోంది. వాస్తవానికి బ్యాంకుల్లో సైతం డబ్బులు డ్రా చేసిన వారికి ఎక్కువగా రూ.100, రూ.200, రూ.500 నోట్లు ఇస్తుండగా అప్పుడప్పుడూ రూ.20 నోట్లు కూడా వస్తున్నాయి. దీంతో మార్కెట్లో రూ.10నోట్ల చలామణి తగ్గింది. కొనుగోలుదారులకు, అమ్మకందారులకు రూ.10, రూ.20 నోట్ల కొరత ఏర్పడింది. ఈ సమస్యను అధిగమించేందుకు బ్యాంకులు రూ. 10, రూ.20 నోట్ల కోసం ఇండెంట్ పెట్టినప్పుడు రూ.20 నోట్లు, రూ. 50 నోట్లు, రూ. 100 నోట్లు ఎక్కువగా వస్తున్నాయని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. దీంతో పది రూపాయల నోట్ల కట్టల కోసం వ్యాపారులు సైతం కావాలని తరుచూ బ్యాంకుకు వచ్చి వెళ్తున్నారని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. ఇక డిజిటల్ సేవలు పెరిగి పోవడంతో నోట్ల చలామణి తగ్గిపోవడంతో రూ.10 నోట్లు రానున్న రోజుల్లో మహాభాగ్యమే కానుంది. మార్కెట్లో రూ.10 కాయిన్స్ ఉన్నప్పటికీ వాటిని చెలామణి చేయడం కష్టమవుతుందని, తీసుకుంటే అవి చెల్లవనే భ్రమలో ఇటు వ్యాపారులు, అటు కొనుగోలు దారులు ఉండటంతో పది రూపాయల కాయిన్ పరిస్థితి అగమ్య గోచరంలా మారింది. దీంతో రూ. 10 నోట్లకు భలే డిమాండ్ పెరిగింది.



నోటు చూపుతున్న వినియోగదారుడు

# ప్రజాసేవలో భాగస్వాములు కావాలి : బీఎల్‌ఆర్



వేములపల్లిలో ఎంపీపీ అనితను సన్మానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**వేములపల్లి, జూలై 4:** పదవీకాలం ముగిసినా ప్రజాహిత సేవలో భాగస్వాములై ప్రజా సంక్షేమానికి కృషిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలో తాజా మాజీ ఎంపీపీ పుట్టల సునీత ఏర్పాటు చేసిన వీడ్కోలు సన్మాన సభలో ఆయన మాట్లాడారు. పదవితో సంబంధం లేకుండా ప్రజా సేవలో నిరంతరం కృషి చేసే వారికి ఎప్పుడు గుర్తింపు లభించి తగిన పదవులు వరిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ పల్లా వీరయ్యను సైతం సన్మానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, పుట్టల పెదవెంకన్న, పుట్టల శ్రీనివాస్, మాజీ సర్పంచులు వల్లంపట్ల రూస్సీ, నాగవెల్లి మధు, రామచంద్రు, పల్లా సోవమ్మ, బుసిరెడ్డి వెంకటరెడ్డి, దైద గిరి, మాతంగి చంటి, హాజీ తదితరులు పాల్గొన్నారు.

**మాడ్గులపల్లి:** తమ పదవీకాలం పూర్తయిన ప్రజల్లో ఉంటామని తాజా మాజీ ఎంపీపీ పోకల శ్రీవిద్య అన్నారు. పదవీకాలం పూర్తయిన ప్రజాప్రతినిధులను గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు, సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పుల్లెంల సైదులు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, ఎంపీడీవో తిరుమలస్వామి పాల్గొన్నారు.

**మర్రిగూడ:** పదవీకాలం ముగిసినా ప్రజల మధ్య ఉండి సమస్యలు పరిష్కరించడానికి కృషిచేస్తానని మాజీ ఎంపీపీ గండికోట రాజమణిహరికృష్ణ అన్నారు. మండల అధికారులు సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు.

# మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



నార్కట్‌పల్లిలో చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

**నార్కట్‌పల్లి, జూలై 4:** మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లిలో ఎంపీడీవో కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 55మంది లబ్ధిదారులకు గురువారం కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఎల్లారెడ్డిగూడెంలో రూ.20లక్షలతో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రం భవనాన్ని ప్రారంభించారు. ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు గృహజ్యోతి, ఉచిత కరెంటు, ఉచిత బస్సు సౌకర్యాన్ని అమలు చేశామని, త్వరలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమాల్లో డీఎంహెచ్‌వో కల్యాణ్, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, ఎంపీటీసీలు పాశం శ్రీనివాస్‌రెడ్డి, పుల్లెంల ముత్తయ్య, చిరుమర్తి యాదయ్య, ఉండ్ర భాగ్యమ్మ, నాయకులు బత్తుల ఊశయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, మేకల వెంకన్న, సాగర్ల సైదులు, దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, సిద్దగోని స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**నకిరేకల్:** గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని నోముల గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్‌రావు, నకిరేకంటి యేసుపాదం, యాస కర్ణాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో ఇద్దరు మృతి





సైదిరెడ్డి కుటుంబసభ్యులను ఓదారుస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**కనగల్, చందంపేట, జూలై 4:** విద్యుదాఘాతంతో నల్లగొండ జిల్లాలో గురువారం ఇద్దరు మృతిచెందారు. చందంపేటలో ట్రాన్స్‌ఫార్మర్ నుంచి బోరుకు ఉన్న విద్యుత్ కనెక్షన్ వైరు తెగి మీద పడి యువకుడు, కనగల్ మండలంలోని బాబాసాయిగూడేనికి చెందిన రైతు విద్యుత్ తీగలు తగిలి మృతిచెందాడు. కనగల్ మండలంలోని బాబాసాయిగూడెం గ్రామానికి చెందిన రైతు, నల్లగొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నల్లబోలు సైదిరెడ్డి(52) గురువారం ఉదయం గ్రామ శివారులోని వ్యవసాయ భూమి వద్దకు వెళ్లాడు. పొలంలో గాలి దుమారానికి తెగిపడిన కరెంట్ వైర్లను సరిచేస్తున్న క్రమంలో సైదిరెడ్డి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. పొలం పక్కనున్న రైతు గమనించి సైదిరెడ్డి కుటుంబసభ్యులకు, పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్త నల్లగొండ ప్రభుత్వానుపత్రికి తరలించారు. సైదిరెడ్డి భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామక్రిష్ణగౌడ్ తెలిపారు. సైదిరెడ్డికి భార్య, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. అందరితో కలివిడిగా ఉండే సైదిరెడ్డి మృతితో బాబాసాయిగూడెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సైదిరెడ్డి మృతదేహానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. సంతాపం తెలిపిన వారిలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జడ్పీటీసీలు మందడి రాంచంద్రారెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

**విద్యుత్ వైరు మీదపడి యువకుడు..**



అనిల్(ఫైల్)

చందంపేట మండలకేంద్రానికి చెందిన కోమళ్ళ అనిల్(22) గురువారం ఉదయం పొలంలో స్ప్రింక్లర్ పైపులు మారుస్తుండగా ట్రాన్స్‌ఫార్మర్ నుంచి బోరుకు ఉన్న విద్యుత్ కనెక్షన్ తీగ అకస్మాత్తుగా తెగి అనిల్‌పై పడడంతో విద్యుదాఘాతంతో తీవ్రం గాయపడ్డాడు. పొలం వద్ద ఉన్న అతని సోదరుడు గమనించి వెంటనే అతనిని దేవరకొండలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు. అదేవిధంగా కనగల్ మండలంలోని బాబాసాయిగూడెం గ్రామానికి చెందిన రైతు నల్లబోలు సైదిరెడ్డి(51) గాలి దుమారానికి బోరు మోటర్ వద్ద తెగిపడిన కరెంట్ తీగలను గురువారం ఉదయం సరిచేస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. ఆయన నల్లగొండ వ్యవసాయ కమిటీ డైరెక్టర్‌గా కూడా పనిచేస్తున్నారు. సైదిరెడ్డి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## బావిలో పడి కాడెద్దు మృతి

**చండూరు రూరల్, జూలై 4:** పత్తిచేనులో అరకదున్నుతుండగా కాలుజారి బావిలో పడి కాడెద్దు మృతిచెందింది. ఈ ఘటన నల్లగొండ జిల్లా చండూరు మండలంలోని బోడంగిపర్తి గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కటుకూరి వెంకన్న తనకున్న వ్యవసాయ భూమిలో పత్తిచేను సాగు చేస్తున్నాడు. గురువారం ఉదయం పత్తిచేనులో గుంటుక కొట్టడానికై మునుగోడు మండలం సానబండ గ్రామానికి చెందిన తన స్నేహితుడు చిలుముల లింగస్వామి దగ్గర బదులుగా అతని కాడెడ్లను తీసుకెళ్లాడు. బొడంగిపర్తి గ్రామంలోని తన వ్యవసాయ భూమిలో గుంటుక కొడుతుండగా పక్కనే ఉన్న బావిని గమనించకుండ కాడెద్దు కాలుజారి బావిలో పడిపోయింది. దానితో పాటుగా జతగా ఉన్న మరోకాడెద్దు, నాగలితో సహా బావిలో పడిపోవడంతో ఒక కాడెద్దు మృతిచెందింది. మరో ఎద్దు గాయపడింది. రైతు గ్రామస్థుల సహకారంతో, ట్రాక్టర్ల ద్వారా రెండు ఎడ్లను బయటకు తీశారు. ఎద్దు కలేబరాన్ని గ్రామంలో ఖననం చేశారు. గాయపడిన ఎద్దుకు చికిత్స చేయించి సానబండకు తీసుకెళ్లారు. జత ఎద్దు తనతో లేకపోవడంతో కాడెద్దుకు బాటజరగక దిక్కులు చూస్తుండటంతో గ్రామస్థులు కన్నీరు పెట్టారు.

# ఆగస్టు 15లోపు రూ.2లక్షల రుణమాఫీ

● నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



మేళ్లచెర్వులో మంత్రి ఉత్తమ్‌కు ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

**పాలకవీడు, జూలై 4:** తెలంగాణలో ఆగస్టు 15వ తేదీ లోపు ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చేస్తామని, ఇది దేశ చరిత్రలోనే కాంగ్రెస్ ప్రభుత్వ రికార్డని నీటిపారుదల, పౌరసరఫరా శాఖామంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా పాలకవీడులో రూ.24కోట్లతో నిర్మించనున్న తహసీల్దారు కార్యాలయం, పోలీస్‌స్టేషన్ ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, మండలంలో వివిధ గ్రామాల్లోని లింక్‌రోడ్లకు గురువారం శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది చేసితీరుతుందన్నారు. మండలానికి ఆరు నెలల్లో రూ.250 కోట్ల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించానని తెలిపారు. త్వరలోనే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బుజ్జీ మోతీలాల్, సుబ్బారావు, గోపాల్, జితెందర్‌రెడ్డి, నాగిరెడ్డి, నీమానాయక్ పాల్గొన్నారు.

**సారూ.. మా సమస్యలు పరిష్కరించాలి**

**కోదాడ:** చాలీ, చాలని వేతనాలతో అనేక ఏళ్లుగా దుర్భర జీవితం గడుపుతున్న తమను ఆదుకోవాలని కోదాడ మున్సిపల్ కార్మికులు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని పర్మినెంట్ కార్మికులతో పాట తమను కూడా పర్మినెంట్ చేసి వేతనాలు ఇవ్వాలని కోరారు. న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు కార్మికులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొమ్ము నాగేశ్వరరావు, కుడుముల గోపి, యలమర్తి వెంకటేశ్వర్లు, మాతంగి నాగమణి, కుడుముల ధనమ్మ, బ్రహ్మం, మంగమ్మ నాగరాజు పాల్గొన్నారు.

**రాజగోపురం నిర్మించాలి : మంత్రి ఉత్తమ్**

**మేళ్లచెర్వు:** ఆలయంలో నూతనంగా నిర్మించే రాజగోపురాన్ని శివనామస్మరణ చేస్తూ, నిర్మించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో గురువారం పర్యటించిన మంత్రి కలెక్టర్ తేజస్ నందలాల్‌పవర్‌తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇష్టకామేశ్వరి సమేత స్వయంబు శంభులింగేశ్వరస్వామి వారిని దర్శించుకున్న మంత్రికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రూ.55 లక్షల వ్యయంతో ఆలయానికి దక్షిణం వైపున ఐదు అంతస్థులతో నూతనంగా నిర్మించే రాజగోపురానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనా సెక్యూలరీ పార్టీ అని ఒకేరోజు హిందూ, ముస్లిం, క్రిస్టియన్లకు చెందిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించామన్నారు. అనంతరం మండల కేంద్రంలో మక్కా మసీదు సమీపంలో రూ.1.50 కోట్లతో షాదీఖానాకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, ఆర్‌అండ్‌బి ఈఈ భాస్కర్, దేవాలయ శాఖ సహాయ కమిషనర్ కె. మహేంద్రకుమార్, ఎంఆర్‌ఓ జ్యోతి, ఎంపీడీవో అజ్గర్ అలీ, మాజీ ఎంపీపీ కొట్టె పద్మ సైదేశ్వరరావు, జడ్పీటీసీ పద్మ గోవిందరెడ్డి, ఆలయ ఈవో కొండారెడ్డి, ఆలయ చైర్మన్ శంభిరెడ్డి, కాపుగల్లు భాస్కర్‌రెడ్డి, మునావర్ పోశం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

**అనంతగిరి మండల అభివృద్ధికి కృషి : మంత్రి ఉత్తమ్**

**అనంతగిరి/కోదాడ:** అనంతగిరి మండలాభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అనంతగిరి మండల కేంద్రంలో ఎంపీడీఓ, తహసీల్దార్, పోలీస్‌స్టేషన్ భవనాలకు శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా మండలాలను ఏర్పాటు చేసింది కానీ వాటి బాగోగులు పట్టించుకోలేదన్నారు. ఎక్కడా కూడా ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు లేవన్నారు. కొత్త మండలాలు ఏర్పాటు చేసి అధికారులు, ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త మండలాల్లోని సమస్యలు పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీంతో పాటుగా మండలంలో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. పరుస్తున్నామని, సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అనంతగిరిని మండల కేంద్రంగా చేశారని, అప్పటి ఎమ్మెల్యే అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ కొణతం ఉమా, కాంగ్రెస్ నాయకులు క్రిష్ణయ్య, శ్రీనివాస్‌రెడ్డి, డేగ కొండయ్య మాట్లాడారు. కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్, ఏఎస్పీ నాగేశ్వరరావు, తహశీల్దార్ రవికుమార్, వేనేపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

**సర్వీస్ రోడ్డు మంజూరుకు కృషిచేస్తా**

అల్వాలపురం, తమ్మర, బండపాలెం గ్రామస్థులకు కోదాడ-ఖమ్మం బైపాస్ రోడ్డు పక్క నుంచి సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తానని మంత్రి ఉత్తమ్ అల్వాలపురం గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఇప్పటికే ఈ విషయంపై సంబంధిత అధికారులకు లేఖ రాశానని తెలిపారు. అల్వాలపురం వచ్చిన మంత్రి దృష్టికి ఈ విషయం తీసుకురావడంతో సర్వీస్ రోడ్డు త్వరలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో కౌన్సిలర్లు సామినేని నరేష్, రమేష్, కనగాల రాధాకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఆర్సీవోను సస్పెండ్ చేయాలి

**●ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు**

**మోత్కూరు, జూలై 4:** గురుకుల పాఠశాలల సమస్యలు పరిష్కరించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఆర్సీవో రజనిని, మోత్కూరు పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటస్వామిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు డిమాండ్ చేశారు. గురువారం మోత్కూరు బాలుర గురుకుల పాఠశాలను ఆయన ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని మాట్లాడారు. కాంట్రాక్టర్లు నాణ్యమైన, ఇవ్వాల్సినంత సరుకులు ఇవ్వకపోవడంతో విద్యార్థులకు ఉడకని అన్నం, నీళ్ల చారే దిక్కవుతున్నాయన్నారు. విద్యార్థుల ఆరోగ్యాలు దెబ్బతింటాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అద్దె భవనాల్లో నడుస్తున్న ఈ పాఠశాలల్లో తగిన మౌలిక వసతులు కూడా లేవన్నారు. నెల కిందట భువనగిరి గురుకుల పాఠశాలలో మహేష్ అనే విద్యార్థి ఫుడ్ పాయిజన్ అయి చనిపోయినా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదని అన్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పరిస్థితులను చక్కదిద్దాలన్నారు. నాయకులు వంశి, వరుణ్ ఆయన వెంట ఉన్నారు.

***గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, కేర్‌టేకర్‌కు నోటీసులు***

మోత్కూరు బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఉడకని అన్నం, నీళ్ల కూర, చారు వడ్డించారని ఇటీవల పత్రికల్లో వచ్చిన వార్తలపై పాఠశాలలో విచారణ జరిపి ప్రిన్సిపాల్‌కు, కేర్‌టేకర్‌కు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్టు ఆర్సీవో రజని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వారిని హెచ్చరించామన్నారు. కొత్త కేర్‌టేకర్‌ను నియమించామన్నారు. విద్యార్థుల సంఖ్యకు తగినట్టుగా ఆహార దినుసులు ఇవ్వాలని, పాలు, కూరగాయల నాణ్యత ప్రతిరోజూ పరిశీలించాలని, రోజువారీ మెనూలో సూచించినట్టుగా కూరగాయలు వండించి వడ్డించాలని ఆదేశించామమని తెలిపారు. విద్యార్థులకు కావాల్సిన డైనింగ్ టేబుల్స్ కోసం హెడ్ ఆఫీసుకు ఇండెంటు పెట్టామని, పాఠశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్‌ను నియమించాలని ఉన్నతాధికారులను కోరామని ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజాసేవలో ముందుండాలి

**భువనగిరి రూరల్, జూలై 4:** విరమణ పదవికే కానీ ప్రజా సేవకు కాదని, ప్రజాసేవలో అందరూ ముందు భాగంలో ఉండాలని పలువురు అన్నారు. జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీల పదవీ కాలం ముగియండంతో పలు చోట్ల వారిని అధికారులు ఆత్మీయంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఐదేళ్ల తమ పదవీ కాలంలో ఎంతో ఆప్యాయగా తనను చూసుకున్నారని జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అధికారులతో అన్నారు. జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డికి గురువారం జడ్పీ కార్యాలయ సిబ్బంది ప్రధాన గేటు వరకు చప్పట్లతో వీడ్కోలు పలికి వాహనంలోకి ఆయన ఎక్కే సమయంలో కింది స్థాయి సిబ్బంది, అటెండర్ల కళ్లల్లో నీళ్లు తిరిగాయి. జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, వైస్ చైర్మన్ ధనావత్ బీకునాయక్, స్థానిక జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్యకు సీఈవో ఎన్.శోభారాణి, డిప్యూటీ సీఈవో డి.విష్ణువర్ధన్‌రెడ్డి, సూపరింటెండెంట్ కె.రమేష్‌రెడ్డి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు.

**చౌటుప్పల్ రూరల్ :** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలను పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎంపీటీసీల వ్యవస్థను రద్దు చేసి మూడెంచెల వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. చౌటుప్పల్ మండల అభివృద్ధిలో తాము భాగస్వామ్యం అయినందుకు గర్వంగా ఉందన్నారు. మండల అభివృద్ధికి సహకారించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఆర్డీవో శేఖర్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొన్నారు.

**సంస్థాన్‌నారాయణపురం:** ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవచేసే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని మాజీ ఎంపీటీసీలు అన్నారు. నారాయణపురం మండలం స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన జైపాల్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్యను మాజీ ఎంపీటీసీలు గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు దోనూరు శ్రావణి జైపాల్ రెడ్డి, రాజునాయక్, దోటి జంగయ్య, శివరాత్రి కవితా సాగర్, ఈసం యాదయ్య, గడ్డం పెంటయ్య, నర్రి నరసింహ, మాజీ సరంచ్ జైపాల్‌రెడ్డి, కట్టెల బిక్షపతి పాల్గొన్నారు.



సంస్థాన్‌నారాయణపురం: ప్రత్యేకాధికారి, తహసీల్దార్‌ను సన్మానిస్తున్న మాజీ ఎంపీటీసీలు



జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి, వైస్ చైర్మన్ బీకు నాయక్‌ను సన్మానిస్తున్న సీఈవో ఎన్.శోభారాణి



జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డికి వీడ్కోలు పలుకుతున్న అధికారులు

# నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలి

***● జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం***

**ఆంధ్రజ్యోతి-న్యూస్‌నెట్‌వర్క్:** నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని, నీట్ స్కాంపై సుప్రీం కోర్టు న్యాయమూర్తులతో విచారణ జరిపించాలని ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. వామపక్ష విద్యార్థి సంఘాలు, ఎన్ఎస్‌యూఐ, యువజన సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపు మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు బంద్ పాటించాయి. భువనగిరిలో విద్యార్థి సంఘాలు బైక్ ర్యాలీ నిర్వహించి పాఠశాలలను, కళాశాలలను మూసి వేయించాయి. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరితో దేశంలోని లక్షలాది మంది వైద్య విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. నాయకులు శివ, శివాణి, వినయ్ పాల్గొన్నారు.

● ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ తదితర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మోత్కూరు మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మోత్కూరు అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యుడు బుర్రు అనిల్‌కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్, రాహుల్ పాల్గొన్నారు.

● యాదగిరిగుట్ట పట్టణంలో విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, నాయకులు అనంతుల నర్సింహ, కంబాల నర్సింహ, అరవింద్ పాల్గొన్నారు.

● చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలను మూసివేసి బంద్ పాటించారు.

● మోటకొండూర్ మండలంలో ఎన్ఎస్‌యూఐ కర్యకర్తలు ప్రభుత్వ విద్యాసంస్థలను మూసివేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి రేగు రమేష్, ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు బీనకాయల మధు, ఏఐవైఎఫ్ బొలగాని అశోక్, ఎన్ఎస్‌యూఐ నాయకులు ఇప్పమహేష్, దేవరకొండ కార్తీక్, మత్స్యగిరి, లెనిన్‌గౌడ్, నరసింహ పాల్గొన్నారు.

● ఆత్మకూరు(ఎం) మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం అయ్యింది. ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు లోడి మహేష్, జి.హరీష్, సిహెచ్.సోమేశ్వరసాయి, కె.మధు, ఏ.సాయి, డి.భరత్, పాల్గొన్నారు.

● వలిగొండ మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు నాగరాజు, మహేష్, సాయికుమార్, ఫర్దీన్, నరేందర్, వంశీ, సుదర్శన్, యాసోబు, గణేష్, దేవేందర్ పాల్గొన్నారు.

● బొమ్మలరామారం, తుర్కపల్లి మండలాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జగన్‌నాయక్, వెంకటేష్, శివ, విజయ్‌కుమార్, రాజశేఖర్, కిరణ్ పాల్గొన్నారు.

● భూదాన్‌పోచంపల్లి మండలంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు రావుల అనిల్, గంగదేవి సాయి, కుక్క అరుణ్‌కుమార్, సురేష్, లక్కీ, శివ, నారి కృష్ణ, శివప్రసాద్, చరణ్ పాల్గొన్నారు.



భువనగిరిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు



మోత్కూరులో నీట్ ప్రశ్నాపత్రాలను దహనం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు



భూదాన్‌పోచంపల్లిలో తరగతులను బహిష్కరిస్తున్న విద్యార్థులు

## 'ఉత్తమ' అవార్డులకోసం దరఖాస్తుల ఆహ్వానం

**భువనగిరి టౌన్, జూలై 4:** జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు- 2024 ఎంపికకోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈవో డాక్టర్ కె.నారాయణరెడ్డి గురువారం ఓ ప్రకటనలో కోరారు. భారత ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు అర్హులైన ఉపాధ్యాయులు ఈ నెల 15వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వెబ్‌సైట్ http:// national awarstoteachers.education.gov.in ద్వారా దరఖాస్తులను చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తులపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించేందుకు ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఆలేరు ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలి

**ఆత్మకూరు(ఎం), జులై 4:** ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని మండలంలోని కప్రాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆ గ్రామం నుంచి యాదగిరిగుట్ట వరకు గురువారం పాదయాత్ర చేపట్టారు. ఈసందర్భంగా పాదయాత్ర సభ్యులు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రజలు ఎంతో ఇబ్బంది పడారని, బీర్ల అయిలయ్యకు నాడు ఏలాంటి పదవి లేకున్నా అన్నీ తానై బీర్ల ఫౌండేషన్ ద్వారా గడప గడకు నిత్యావసర సరుకులు అందించారని, ఉచితంగా అంబులెన్స్ సౌకర్యం కల్పంచారని తెలిపారు. అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరుతూ యాదగిరిలక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం వరకు పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. సామ శ్రీనివాస్‌రెడ్డి, కవిడే చంద్రశేఖర్, బండ క్రిష్ణ, బండ అయిలయ్య, నూనెముంతల బిక్షం, బొట్టు యాదయ్య, బొట్ల అనిల్, కొంగరి రాజు, కప్పె మచ్చగిరి, శ్రీను, రామచంద్రు పాదయాత్రలో పాల్గొన్నారు.



పాదయాత్ర నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ఎన్నికల హామీలను అమలు చేయాలి

**తుర్కపల్లి, జూలై 4:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మేకల లావణ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో రాష్ట్ర మహిళా మోర్చ పిలుపు మేరకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దేశ్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహిణులకు రూ.2500లు, కల్యాణలక్ష్మి పథకం కింద ఇచ్చే రూ.లక్ష నగదుతో పాటు తులం బంగారం వంటి తదితర పథకాలను వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బానోతు చత్రు నాయక్, నాయకులు మేకల శ్రీనివాస్, ఆకుల రమేశ్, కొక్కొండ లక్ష్మీనారాయణ, గోనె స్వరూప, మేకల పాండు, కందుకూరి వేణు, పిడుగు లక్ష్మయ్య, బానోతు శ్రీకాంత్, భద్రునాయక్, స్వామినాయక్, తోడేటి జహంగీర్, మోత్కుపల్లి బిక్షపతి ఉన్నారు.

**యాదగిరిగుట్ట రూరల్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ మహిళామోర్చ తహసీల్దార్ వెంకటేశ్వర్లు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మోర్చ నాయకులు బొమ్మగాని రాజమణి, బోడ రాధ, భువనగిరి అవంతిక, లక్ష్మ, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

## వర్షాలు కురవాలని పుట్టగూడెంలో పూజలు

**రాజాపేట, జూలై 4:** రాజాపేట మండల కేంద్రంలో వర్షాలు కురిపించు వాన దేవుడా అంటూ గురువారం రాజాపేట మండలం పుట్టగూడెంలో గ్రామస్థులు, పూజలు నిర్వహించారు. పెద్దబావి, మైసమ్మ తల్లికి పూజలు నిర్వహించి వేడుకున్నారు. కార్యక్రమంలో రామ్‌జీనాయక్, రెడ్యా నాయక్, విట్టల్ నాయక్, లచ్చు నాయక్, లక్ష్మణ్ నాయక్, నర్సింహ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై కొనసాగిన సీపీఎం పోరుబాట

**బొమ్మలరామారం, జూలై 4:** ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాట కార్యక్రమం గురువారం కొనసాగింది. బొమ్మలరామారం మండలంలోని కాజీపేట బీటీ రోడ్డు గుంతల మాయమైనా అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. బొమ్మలరామారం మండల పరిధిలో ఉన్న కాజీపేట గ్రామంలో గుంతలమైన బీటీ రోడ్డును పరిశీలించారు. బీటీ రోడ్డు నిర్మాణానికి బడ్జెట్ కేటాయించి రోడ్డును బాగుచేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం నాయకులు రవీందర్‌రెడ్డి, మైసయ్య, గణేష్‌రెడ్డి, నరసయ్య గౌడ్, గణేష్ పాల్గొన్నారు.

**వలిగొండ:** పులిగిల్ల-కేర్చుపల్లి గ్రామాల నడుమ ఉన్న బీటీ రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పులిగిల్ల గ్రామంలో సీపీఎం పార్టీ పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ముత్యాలు, వెంకట్‌రెడ్డి, చంద్రమౌళి, నర్సింహ, బిక్షపతి, సత్తిరెడ్డి, యాదయ్య, చంద్రయ్య, శంకరయ్య, ముత్తయ్య, రవి పాల్గొన్నారు.

**మోత్కూరు :** మండలంలోని పాలడుగు పెద్దచెర్వు కత్వకు రంధ్రాలు పడి చెరువు పూర్తిగా నిండక ముందే కత్వ రంధ్రాల్లోంచి నీరు వృథాగా పోతున్నందున ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి కత్వకు మరమ్మతులు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. పాలడుగు చెర్వు వద్ద సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఆందోళనలో ఆయన పాల్గొని మాట్లాడారు. సుమారు 300 ఎకరాల ఆయకట్టు కల్గి ఉండటంతో పాటు, దత్తప్పగూడెం, పొడిచేడు గ్రామాల చెర్వుల్లోకి నీరు అందించే పాలడుగు చెర్వుకు మరమ్మతులు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం చూపుతోందన్నారు. చిన్నతూము, పెద్దతూము ద్వారా నీరు ప్రవహించే కాల్వలకు కూడా మరమ్మతులు చేపట్టాలన్నారు. నాయకులు దడిపెల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి చంద్రయ్య, సోమరాజు, లక్ష్మణ్, గంగయ్య పాల్గొన్నారు.

**ఆత్మకూరు(ఎం) :** డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సీపీఎం నాయకులు గురువారం పరిశీలించి, లబ్ధిదారుల సమస్యలు అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో సెప్టిక్ ట్యాంక్ సౌకర్యం లేక ఇళ్లలో మరుగుదొడ్లు వినియోగించడంలేదన్నారు. ఈసమస్య కారణంగా మహిళలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వేముల బిక్షం, జి.స్వామి, టి.సత్యనారాయణరెడ్డి, కె.వెంకట్‌రెడ్డి, సిహెచ్ మల్లేశం పాల్గొన్నారు.

**తుర్కపల్లి:** మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా మార్చి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని గురువారం ఆమె సందర్శించి ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందరన్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎక్కువ మంది నిరుపేద గిరిజనులే ఎక్కువగా ఉంటారని, పీహెచ్‌సీని ఆశ్రయించేది ఎక్కువ మంది నిరుపేదలేనని, వారికి మెరుగైనా వైద్యం అందించడం కోసం ఈ ఆసుపత్రి స్థాయిని పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు ఐద్వా మండల అధ్యక్షురాలు ఆవుల కళమ్మ, లక్ష్మి, పోచమ్మ, అనురాధ, భాగ్యమ్మ పాల్గొన్నారు.





ఆత్మకూరు(ఎం): డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యలు తెలుసుకుంటున్న సీపీఎం నాయకులు



వలిగొండ: పులిగిల్ల-కేర్చుపల్లి రోడ్డుపై నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

# దొడ్డి కొమరయ్య పోరాటం స్ఫూర్తిదాయకం

**ఆంధ్రజ్యోతి-న్యూస్‌నెట్‌వర్క్:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య పోరాటం స్ఫూర్తిదాయకమని, సాయుధ పోరాటాన్ని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని పలువురు నాయకులు కొనియాడారు. జిల్లా వ్యాప్తంగా కొమరయ్య వర్ధంతిని వామపక్షాలు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కురుమ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. భువనగిరిలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడారు. కొందరు చరిత్రను వక్రీకరిస్తుండడంతో భవిష్యత్ తరానికి వాస్తవాలు తెలియని పరిస్థితి నెలకొన్నదన్నారు. దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తి నేటి తరానికి అవసరమన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండమడుగు నర్సింహ, మాటూరి బాల్‌రాజ్, రాజు, నర్సింహ, శ్రీశైలం, కృష్ణ, బాలనర్సింహ, భాస్కర్, రాంబాబు పాల్గొన్నారు జిల్లా కేంద్రం భువనగిరిలో దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దయ్యాల నర్సింహ, మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని కోరారు. భువనగిరిలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతిలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బండారు నర్సింహ, బుడుమ శ్రీశైలం, ఎల్లంల సత్యనారాయణ, కొండె శ్రీశైలం, మద్దెపురం బాల నర్సింహ, మోహన్‌నాయక్, భూక్య సంతోష్, బండారు విక్రమ్ పాల్గొన్నారు.

● భువనగిరి మండలంలోని తాజ్‌పూర్‌లో దొడ్డి కొమరయ్య విగ్రహానికి బీఆర్ఎస్ జిల్లా నేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బొమ్మారపు సురేష్ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.

● వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, నాయకులు మెరుగు వెంకటేశం, ముత్యాలు, బిక్షపతి, మల్లేశం, స్వామి, నాగరాజు పాల్గొన్నారు.

● మోత్కూరు మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి పుల్కరం మల్లేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు జంగ నర్సయ్య, పోచం కన్నయ్య, తాడూరు లక్ష్మీనర్సయ్య, తొట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

● చౌటుప్పల్‌లో కొమరయ్య చిత్రపటానికి కురుమ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆలె నాగరాజు, కురుమ సంఘం నాయకులు చిన్నం బాలరాజ్, బండారు నర్సింహ్మ, కొండె శ్రీశైలం, కడగంచి చలమంద రాజు, రాజేశ్ , నారి బాలరాజ్, శివశంకర్, వెంకటేశ్, నర్సింహ పాల్గొన్నారు.

● మోటకొండూర్ మండల కేంద్రంలోని కురుమ సంఘం భవన్‌లో కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు బాల్ద సిద్ధులు, ఉపాధ్యక్షుడు భూమండ్ల అశోక్, బచ్చ శ్రీశైలం, భూమండ్ల శ్రీనివాస్, బుగ్గ బాలరాజు, చిర్ర రవీందర్, మల్గా అశోక్, అలేటి నాగరాజు, సిద్ధులు, ఇస్తారి, విఠల్, దామర పరశురాములు పాల్గొన్నారు.

● ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో కొమరయ్య చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు అర్పించారు. కార్యక్రమంలో గొర్ల కాపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కోరె బిక్షపతి, మండల కురుమ అధ్యక్షుడు మజ్జిగ రాంబాబు, కోరె బీరయ్య, ఎం.నర్సయ్య, ఎం.మల్లయ్య, బి.శివాజీ, కె.మల్లయ్య పాల్గొన్నారు.

● సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి కొమరయ్య విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమితి అధ్యక్షుడు మంగ మల్లేష్, నాయకులు గణం అంజయ్య, కోడూరి అశోక్, మంగ పర్వతాలు, బర్లా నరసింహ, చెరుకుపల్లి బీరయ్య, చెరుకుపల్లి నరసింహ, నరసింహ పాల్గొన్నారు.

● ఆలేరు మండల కేంద్రంతో పాటు కొలనుపాక, మందనపల్లి గ్రామాల్లో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో కురుమ సంఘం మండల అధ్యక్షుడు బండ పర్వతాలు, ఎగ్గిడి శ్రీశైలం, రమేష్, భిక్షపతి, శ్రీనివాస్, నర్సింహులు పాల్గొన్నారు.

● రాజాపేట మండల కేంద్రంలో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జూకంటి ప్రవీణ్‌కుమార్, నాస్‌పరి సుధాకర్, బింగి కరుణాకర్, ఉట్కూరి అశోక్‌గౌడ్, నెమిలే మహేందర్, మేక రమేష్, బల్లా దామోదర్, బాల్ద శ్రీకాంత్ పాల్గొన్నారు.





భువనగిరిలో దొడ్డికొమరయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు



ఆలేరులో దొడ్డి కొమరయ్యకు నివాళులర్పిస్తున్న కురుమ సంఘం నాయకులు



చౌటుప్పల్‌లో కొమరయ్య ఫ్లెక్సీ వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**భువనగిరి రూరల్, జూలై 4:** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని తాజ్‌పూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఓల్డ్ స్టూడెంట్ వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి సలీం, పక్కీరు కొండల్‌రెడ్డి , మాజీ సర్పంచ్ బి.సురేష్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, గ్రామస్తులు ఓరుగంటి రమేశ్, హెచ్ఎం వెంకటేశ్, జి.సుగుణాకర్ లున్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి

**మోత్కూరు, జూలై 4:** మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొంపెల్లి సోమయ్య అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు అంతటి వెంకటయ్య సోమయ్య భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

**గుండాల, జూలై 4:** విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌లో గురువారం తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మా ట్లాడారు. ఈసందర్భంగా హాస్టల్ విద్యార్థులను మెను ప్రకారం భోజనం అందిస్తున్నారా అని అడిగారు. ఎంపీడీవో దేవిక, ఎంపీవో ధనుంజయ్ ఉన్నారు.



వంటలను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు

## పీఎంజీజేవై బీమా చెక్కు పంపిణీ

**భూదాన్‌పోచంపల్లి, జూలై 4:** ది పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఖాతాదారుడు వంగూరి కృష్ణ ఇటీవల మృతి చెందగా ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకంలో భాగంగా రూ. 2 లక్షల చెక్కును గురువారం ఆయన భార్య వనజకు బ్యాంకు చైర్మన్ తడక రమేష్ అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈవో సీత శ్రీనివాస్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి వెంకట బాలసుబ్రహ్మణ్యం, సూరపల్లి రమేష్ పాల్గొన్నారు.